
# ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి






ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట

బుధవారం 15 అక్టోబర్ 2025 పేజీలు : 6


# గవర్నర్ పర్యటనకు తగిన ఏర్పాట్లు చేయాలి



ఈనెల 16న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రానున్న నేపథ్యంలో తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పాలమూరు విశ్వవిద్యాలయ నాల్గవ స్నాతకోత్సవానికి, జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగే జిల్లా అధికారుల సమావేశం, వివిధ రంగాల ప్రముఖులతో సమావేశం కార్యక్రమానికి హాజరుకానున్న దృష్ట్యా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ రాక సందర్భంగా ఆయా శాఖల అధికారులు వారి బాధ్యతలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధులు నిర్వహించాలని సూచించారు.



# కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలి

- మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మా సత్యం
- నీ లాక పూటకో పార్టీ మారే వ్యక్తిని కాదు, ప్రజా సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చా
- మాజీ మున్సిపల్ చైర్మన్ రాచోటి శ్రీశైలం
- భూకబ్జాకు పాల్పడినట్లు రుజువు చేస్తే ఏ ప్రమాణానికైన సిద్ధం...
- కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ షాహేద్...
- రాజకీయాలకు అతీతంగా కల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తాం...

# పోలీస్ కళా బృందం ద్వారా సామజిక అంశాలపై అవగాహన కార్యక్రమం

సైబర్ నేరగాలు బ్యాంకు,విద్యుత్ శాఖల నుండి ఫోన్ చేస్తున్నాము అని అంటారు ఓటీపీ చెప్పండి అంటారు అలాంటి వాటికి ఎవరు మోసపోకండి



# వ్యవసాయంలో మంచి యాజమాన్య పద్ధతులు పాటించాలి

**సిద్దిపేట :** తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ పరిశోధన స్థానం వద్ద రైతు సదస్సు మరియు వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కలెక్టర్ ముందుగా వ్యవసాయ ప్రదర్శన స్టాళ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి సంతోష్ కుమార్, ఏడిఏ పద్మ, అసోసియేషన్ డీన్ ఏ జి కాలేజీ సిరిసిల్ల సునీత దేవి, రైతులు తదితరులు పాల్గొన్నారు. తోర్నాల వ్యవసాయ విద్యాలయ విద్యార్థులు మరియు బీజేఅర్ వ్యవసాయ కళాశాల జిల్లెల్ల గడ్డ సిరిసిల్ల విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమ ముగింపు కార్యక్రమంలో ఈ సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఆహారం అందరికీ అవసరం. వ్యవసాయ యూనివర్సిటీ వారి యొక్క రీసర్చ్ ను ప్రజలకు ఉపయోగించడానికి కృషి చేస్తున్న విద్యార్థులు నా యొక్క అభినందనలు. విశాలమైన దృక్పథం తో అనేక ప్రయోజనం కోసం రైతులు పంటలు పండిస్తున్నారు. మన దేశం లో 150 కోట్ల జనాభా ఉన్నాకూడా ఆహారాన్ని అందువ్వగలుగుతున్నాం. కరోనా సమయం లో కూడా ఆహారం గురించి ఎక్కడ ఇబ్బంది కలగ కుండా సగర్వంగా నిలబడగలిగింది అంటే ఆది ఒక్క రైతు వలనే. నేను 20 సంవత్సరాలు వచ్చే వరకు వ్యవసాయం, చేశాను అన్ని పంటలు పండించే ప్రక్రియ గూర్చి పూర్తి అవగాహన ఉంది. గతంలో సంప్రదాయ పద్ధతుల్లో వ్యవసాయ ఉండేది. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త వంగడాలను, కొత్త పద్ధతులను వరి,




పత్తి ఇతరత్ర పంటలను ఆయా పద్ధతులను అలవర్చుకుని రసాయనాలు వాడకుండా విద్యార్థులు తెలియజేసే రకరకాలైన పద్ధతులు రైతులు అలవర్చుకోవాలి.

యూరియా బాగా వాడడం వలన అనారోగ్యాలకు గురి అవుతున్నారు. అనారోగ్యానికి కారణం రసాయన ఎరువులు వాడడం మూలంగానే నేల, నీరు, గాలి, కలుషితం అవుతుంది. ఈ కలుషితం అయిన నేల నుండి ఆహారాన్ని, నీటిని తాగుతున్నాం, గాలి నీ పిలుస్తున్నాం. గతం లో లేని రోగాలు ఆరోగ్య సమస్యలు ఇప్పుడు వస్తున్నాయి. దయచేసి మేలి రకమైన పద్ధతుల ద్వారా ఆర్గానిక్ లో వ్యవసాయ పద్ధతులను అలవర్చుకుని అందరం ఆరోగ్యంగా ఆహారాన్ని మంచి యాజమాన్య పద్ధతులు పాటించాలని, ఇది ఒక్క రోజు తో అయ్యేది కాదు మెల్లమెల్లగా మంచి ఆహారాన్ని అందించి అందరికీ జీవనాల్ని అందివ్వడం కోసం ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని తెలిపారు

# మంథనిలో విద్యను వ్యాపారంగా చూస్తున్న పలు ప్రైవేట్ పాఠశాలలు

**అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి**

**మొద్దు నిద్రలో విద్యాశాఖ అధికారులు**

**ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బందెల రాజ్ కుమార్**

**మంథని :** మంథని మండలంలో కొన్ని ప్రైవేటు పాఠశాలలు విద్యను వ్యాపారంగా చూస్తున్నాయని కనీస విద్య ప్రమాణాలు పాటించకుండా ఫీజుల దోపిడీ చేస్తున్న కూడా విద్యాశాఖ అధికారులు చోద్యం చుస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బందెల రాజ్ కుమార్ మండిపడ్డారు. మంగళ వారం మంథని పట్టణంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బందెల రాజ్ కుమార్ హాజరై మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు మాసాలు కావస్తున్న ఇప్పటివరకు జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారి గాని ఏ యొక్క ప్రైవేట్ పాఠశాలను సందర్శించి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని అన్నారు. మంథనిలో ప్రైవేట్ పాఠశాలలకు ఫీజుల నియంత్రణ అనేది లేకుండా పోయిందని ఆరోపించారు. పాఠ్యపుస్తకాల నుంచి మొదలు కొని టై,బెల్ట్,ఐడి కార్డులు, డ్రెస్సుల, పేరిట పలు ప్రైవేటు పాఠశాలలు విద్యార్థుల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. మంథని బాలికల (ఎస్ఎంహెచ్) హాస్టల్ కు ఇండివిద్యుయల్ వార్డెన్ నియమించాలని పలుమార్లు సంబంధిత అధికారులకు,జిల్లా



కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చినప్పటికీ కూడా హాస్టల్స్ ను ప్రారంభించకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. హాస్టల్లను మూసివేసే దిశగా సంబంధిత అధికారులు చూస్తున్నట్టు కనబడుతుందని వారు మండిపడ్డారు. వెంటనే ఎస్సీ బాలికల (ఎస్ఎంహెచ్) హాస్టల్కు ఇండివిద్యుయల్ వార్డెన్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే మంథనిలో ఒక స్కూల్లో పూర్తిగా యూనిఫామ్ వేసుకు రాలేదని నెపంతో పిఈటి ఆ విద్యార్థి ని 100 బస్కీలు తీయించడం జరిగిందని ఆ సమాచారం కూడా పలు పత్రికల్లో వచ్చినప్పటికీ కనీసం ఆ స్కూలుకు వెళ్లి ఏం జరిగింది అని తెలుసుకునే పరిస్థితిలో కూడా మంథని విద్యాశాఖ అధికారులు లేరు అని అన్నారు.మంథనిలోని విద్యాశాఖ అధికారులు దున్నపోతు మీద వర్షం పడ్డ చందంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా మంథనిలోని విద్యాశాఖ అధికారులు మొద్దు నిద్ర వీడి విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి తేజ, ప్రవీణ్, గణేష్, రోహిత్ పాల్గొన్నారు.

## ఈనెల 22 వరకు సత్యసాయి ఉచిత టైలరింగ్, మగ్గం వర్క్, జ్యూట్ బ్యాగుల తయారీ

**శిక్షణకు మహిళలు దరఖాస్తు చేసుకోవలెను**



**నాగర్ కర్నూల్ (టౌన్) : అక్టోబర్ 14 ప్రజా జ్యోతి** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలు సందర్భంగా శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ మరియు సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో మహిళలకు 45 రోజుల పాటు ఉచితంగా లేడీస్ టైలరింగ్, జ్యూట్ బ్యాగుల తయారీ, మగ్గం వర్క్స్, తయారీ లపై వేరువేరుగా సత్యసాయి మందిరంలో ఈనెల 23 నుండి శిక్షణ ఇవ్వనున్నట్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్,శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్యలు ఓ ప్రకటన లో తెలిపారు. శిక్షణకు దరఖాస్తుచేసుకునే మహిళలు చదవడం, వ్రాయడం వచ్చి ఉండాలని,మహిళా శిక్షకురాలుచే ప్రత్యేకంగా నాగర్ కర్నూల్ సత్యసాయి మందిరం ఆవరణలో శిక్షణా తరగతులు మహిళా వస్త్రాల తయారీ (టైలరింగ్),జ్యూట్ బ్యాగుల తయారీ మరియు మగ్గం వర్క్ నేర్పుటలలో వేరువేరుగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నన్నామని, శిక్షణ సమయంలో భోజన,నివాస వసతి సత్యసాయి మందిరంలో కల్పించనున్నామని అన్నారు.శిక్షణ పొందుటకు మహిళలు ఈనెల 22 బుధవారం వరకు ఒక ఫోటో,ఆధార్ కార్డు జిరాక్స్, వ్యక్తిగత సెల్ నెంబర్తో పాటు దరఖాస్తులు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సత్యసాయి మందిరంలో అందజేయాలని అన్నారు.శిక్షణ తరగతులు ఈ నెల 23 గురువారం నుండి ప్రారంభమౌతాయని మరిన్ని వివరాలకు సెల్ 6281412245 లేదా 9441303182 లలో సంప్రదించాలన్నారు.

## ఆరోగ్య మహిళ పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్న ఉచిత వైద్య పరీక్షలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. నగరంలోని సప్తగిరి కాలనీ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆరోగ్య మహిళ పరీక్షలు చేయించు కుంటున్న మహిళలతో మాట్లాడి ఉచిత పరీక్షల గురించి మరింత మందికి తెలియజేయాల న్నారు. ఆరోగ్య మహిళ పరీక్షల రికార్డు పరిశీలించారు. రక్తపోటు, షుగర్ వ్యాధిగ్రస్తుల వివరాలను పక్కాగా నమోదు చేసి వారికి ప్రతి నెలా మందులు అందజే యాలనీ అన్నారు. ప్రయివేటు స్టోర్స్ లభించే అన్ని మందులు ప్రభుత్వ ఆసుపత్రి లో ఉచితంగా అందజేస్తారనే విషయం ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో రీస్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు. గర్భిణీలకు సిజేరియన్ కాన్పు వల్ల కలిగే సమస్యలను వివరించి సాధారణ డెలివరీలకు ప్రోత్సహించాలన్నారు. గర్భిణీలకు క్రమం తప్పకుండా బరువు తూస్తూ హేమోగ్లోబిన్ పరీక్ష చేయాలన్నారు. హెచ్ బి తక్కువ ఉన్న మహిళలకు ఐరన్ మాత్రలు అందజేయడంతో పాటు పోషకాహారం సూచించాలని తెలిపారు. అనంతరం ఆరోగ్య మహిళ పరీక్షల్లో భాగంగా ఈ ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ వాహనంలో 2డి ఎకో, ఎక్సరే, మమ్మోగ్రఫీ పరీక్షల తీరును కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వైద్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సనా, వైద్య


# ఓట్ల చోరీతో అధికారంలోకి వచ్చిన బిజెపి

**కల్వకుర్తి, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి):** దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో బిజెపి ఓటు చోరీతో అధికా రంలోకి వచ్చిందని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం ఏఐసీసీ, పిసిసి,ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఓటు చోరీ కార్యక్రమాన్ని కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందల సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కు రాజ్యాంగం అని ప్రాథమిక హక్కుగా భావించే ప్రతి వ్యక్తి హక్కులు కేంద్ర బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందని వారు అన్నారు. గత లోక్సభఎన్నికల్లో మహాదేవపురం నియోజవర్గంలో ఒకే కుటుంబానికి చెందిన 80 వేల ఓటు నమోదు చేశారని ఒకే ఓటు నాలుగు రాష్ట్రాల్లో నమోదు చేశారని సాక్షాలతో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ పార్లమెంటులో బట్టబయలు చేసి చూపించడం జరిగిందని అన్నారు. కమిషన్ చెప్పు చేతుల్లో పెట్టుకొని రాహుల్ గాంధీకే నోటీసులు ఇచ్చారని ఇంత దుర్మార్గమైన ప్రభుత్వం ఎక్కడైనా ఉందా అని వారు ప్రశ్నించారు. ఓటు చోరీ వల్ల మన్సూర్ అలీఖాన్ 26 ఓట్ల తేడాతో ఓడిపోయారని రాహుల్ గాంధీ నిరూపించాడని ఆయన తెలిపారు. మహారాష్ట్ర ఎన్నికల తో పాటు పలు రాష్ట్రాల్లో ఓటు చోరీ వల్ల బిజెపి అధికారంలోకి వచ్చిందని ఆయన అన్నారు. ఏసీబీ, ఈడిని అడ్డం



పెట్టుకొని కూడా చాలా రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చారన్నారు. బిజెపి 2018 లో అధికారం కొచ్చింది కానీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని కాంగ్రెస్ పార్టీ మాత్రం మొదటి నుంచి గరీబ్ హటావో బ్యాంకులను జాతీయకరణ ఆర్థిక సంస్కరణ కంప్యూటర్ కరణ, మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు ఆర్థిక సంస్కరణలు కూడా చేయడం జరిగిందని ఆయన అన్నారు. కానీ బిజెపి అధికారం కు వచ్చినంక చెప్పుకోవ డానికి ఎలాంటి అభివృద్ధి పనులు లేవని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ విజయభాస్కర్, మైనార్టీ నాయకురాలు రేష్మ, దున్న సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి





దిఅఖిలభారత ఐక్య రైతు సంఘం
జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి)** నారాయణపేట జిల్లాలో పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం( ఏఐయుకేఎస్) ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్( రెవెన్యూ) ఎస్ శ్రీను గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో అత్యధికంగా పత్తి సాగు చేయడం జరిగింది. వర్షాలు సరిగ్గా కురిసి పంట ఏపుగా పెరిగి పంట చేతికి వచ్చే సమయంలో అధిక వర్షాలకు పూత, పిందె రాలి పంట దిగుబడి సగానికి పడిపోయిందని అన్నారు. చేతికి వచ్చిన పంటను అమ్ముకుందామంటే మార్కెట్లో అత్యధికంగా 7500 నుండి అత్యల్పంగా 4,500 వరకు ధర చెబుతున్న రైతుకు సరాసరి 5500 నుండి 6000 వరకు మాత్రమే ధర వస్తుందన్నారు. దీనితో రైతులు పెట్టిన పెట్టుబడి చేతికి రాక అప్పుల ఊబిలో కూరుకపోయే పరిస్థితి ఉందన్నారు. రైతుకు కొంతమేర ఊరట ఇవ్వాలంటే ప్రభుత్వం తక్షణమే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి తేమశాతం 20 ఉన్న ప్రభుత్వం ప్రకటించిన ధరకు రూ,, 8110/-లకు కొనుగోలు చేయాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ విధానాల వల్ల దేశ వ్యవసాయ రంగం పూర్తిగా సంక్షోభానికి గురవుతుందని అన్నారు. దేశవ్యాప్తంగా 60 లక్షల కుటుంబాలకు పైగా ప్రతి పంటను సాగు చేస్తున్న వారికి సరైన ప్రోత్సాహకాలు ఇచ్చి ఆదుకోవాలి కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దీనికి భిన్నంగా వ్యవహరిస్తూన్నది. భారత్ -అమెరికా పరస్పర ఒప్పందంలో భాగంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా ఒత్తిడికి గురై పత్తిపై ఉన్న 11% సుంకాన్ని రద్దు చేయడం దేశ పత్తి రైతులకు గొడ్డలి పెట్టు లాంటిది అన్నారు. స్వామినాథన్ సిఫారసుల ప్రకారం రైతు పెట్టుబడి పై 50% (%జ%2ం 50 ) కలిపి ధర నిర్ణయించాలి ఈ రకంగా కాకుండా ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు పత్తికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొడవు పింజారాకానికి 8110/- రూ,,లు, మధ్యస్థ రకానికి 7710/-రూ,, లుగా నిర్ణయించడం జరిగింది. స్వామినాథన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధర పత్తికి 10075 రూపాయలు ఇవ్వాలి. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పై ధరలు కూడా ప్రస్తుతం దేశంలో అమలు కావడం లేదు ప్రస్తుత నారాయణపేట జిల్లాలో పత్తి మార్కెట్లో మెజారిటీగా యావరేజ్ రేటు 6000 మాత్రమే ధర చెల్లిస్తున్నారన్నారు. అధిక వర్షాల కారణంగా పత్తి దిగుబడి 3,4 క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వస్తుంది. అధిక పెట్టుబడులు పెట్టి అప్పుల పాలై రైతు తీవ్రమైన నష్టానికి గురవుతున్నారన్నారు. దీని కారణంగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశ ప్రజలు ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, కొండ నరసింహులు, సహాయ కార్యదర్శి బి నారాయణ, ఉషప్పు, నర్సిరెడ్డి నర్సింహులు, చుక్కప్ప తదితరులు పాల్గొన్నారు

## నారాయణపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని ఎంపిక ప్రక్రియలో భాగంగా

సంఘటన్ శ్రీజన్ అభియాన కార్యక్రమం,



**నర్వ అక్టోబర్ 14 ప్రజా జ్యోతి** నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో ఏఐసీసీ పరిశీలకులు కర్ణాటక ఎమ్మెల్సీ నారాయణ స్వామి ,ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి మక్తల్ నియోజకవర్గ బ్లాక్ లోని నర్వ మరియు ఉట్కూర్ మండలాలకు సంబంధించిన సీనియర్ నాయకులతో మంగళవారం మధ్యాహ్నం నారాయణపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి గారి లిఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. లిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జిల్లా డిసిసి కార్యవర్గం, నర్వ, ఉట్కూర్ మండలాల మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది,

## డిజిపినిమర్యాదపూర్వకంగా కలిసినా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చెర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి



**కల్వకుర్తి, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి):**హైదరాబాద్ నగరంలోని డిజిపి కార్యాలయంలో ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన డిజిపి బి. శివధర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ...

## స్వాధీనం చేసుకున్న ఫోన్లు అందజేసిన జిల్లా ఎస్పీ



**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 14 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఫోన్లు పోగొట్టుకున్న 126 మందికి ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రికవరీ చేసిన ఫోన్లవిలువ దాదాపు రూ. 20 లక్షలు ఉందన్నారు. ఫోన్లు పోగొట్టుకున్న వారు తమ సమీప పోలీస్ స్టేషన్ కు లేదా ఆన్లైన్ పోర్టల్లో ఫిర్యాదు చేయవచ్చని,ఆన్లైన్ పోర్టల్ ప్రారంభమైనప్పటి నుండి మొత్తం 4,487 కంప్లైంట్లు స్వీకరించగా, వాటిలో 1,631 ఫోన్లను స్వాదీనం చేసుకుని యజమానులకు అందజేశామని,రికవరీ చేసిన ఫోన్ల మొత్తం విలువ దాదాపు రూ. 2. 5 కోట్లు ఉంటుందని ఎస్పీ వివరించారు. ఫోన్ పోయిన వెంటనే ఫిర్యాదు చేస్తే రికవరీ చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు, ఎస్ బి ఐ పార్వతాలు,ఐటి కోర్ సిబ్బంది విక్రమ్, వివిధ పోలీస్ స్టేషన్ల కానిస్టేబుల్ లు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ వెలుగులోకి గ్రామ సామాజిక కార్యకర్త కృషి.






గ్రామ పౌరుడిగా నిరాహార దీక్ష ఫలితం.
ఆర్టీసీ బస్టాండ్ కు నిధులు మంజూరు.

**కొల్లాపూర్ అక్టోబర్ 14 ప్రజా జ్యోతి.** పెంట్లవెల్లి మండలం ఆర్టీసీ బస్టాండ్ స్థితిల వ్యవస్థగా ఉన్నది. మరియు బస్టాండ్ లోపలికి బస్సు రావట్లేదని. రాష్ట్ర ప్రభుత్వానికి పెంట్లవెల్లి గ్రామానికి చెందిన గ్రామ పౌరుడు సామాజిక కార్యకర్త మూలే మేఘరాజు పలుసార్లు రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్టీసీ బస్టాండ్ విషయం పైన మొరపెట్టుకున్నారు, కొల్లాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్కు.రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మేనేజింగ్ డైరెక్టర్ దృష్టికి అనేకసార్లు లికిత పూర్వకంగా విషయాన్ని తెలియపరిచారు. ఇప్పటికైనా పెంట్లవెల్లి ఆర్టీసీ బస్టాండ్ కు రాష్ట్ర ప్రభుత్వము నిధులు మంజూరు చేసిన సందర్భంగా పెంట్లవెల్లి మండలంలో ఉన్న గ్రామ ప్రజలు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు. ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఆధ్వరంలో. 15-3-1997లో ఆనాటి కొల్లాపూర్ నియోజక వర్గ శాసనసభ్యులు కటికనేని మధుసూదన్ రావు హయములో ఆర్టీసీ బస్టాండ్ను ప్రారంభించారు. నాటి నుండి నేటి వరకు పెంట్లవెల్లి బస్టాండు లోపలికి బస్సులు రావటం లేదని పలుసార్లు ఆర్టీసీ అధికారులకు లికిత పూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వానికి మొరపెట్టుకున్న మేఘరాజు . 28 సంవత్సరాల నుండి బస్టాండ్ లోపలికి బస్సులు రావడం లేదని పెంట్లవెల్లి చుట్టుపక్కల ఉన్న. గ్రామాలు 16. 17. గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారు. విషయాన్ని తెలుసుకున్న సామాజిక కార్యకర్త మూలే మేఘరాజు. 26-05-2025 సంవత్సరం బస్టాండ్ అభివృద్ధి కొరకు నిరాహార దీక్షకు సిద్ధమై బస్టాండ్ ఆవరణలో దీక్ష శిబిరం టెంటు వేసుకొని కూర్చున్నాడు, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి పెట్టి బస్టాండ్ లోపలికి బస్సులు వచ్చేలా కృషి చేశానని అని సామాజిక కార్యకర్త మూలే మేఘరాజు మాట్లాడారు. ఆరు పర్యాయాలు కొల్లాపూర్ నియోజక వర్గానికి ఎమ్మెల్యేగా మంత్రిగా ప్రాతినిధ్యం వహించిన మంత్రి జూపల్లి కృష్ణారావు. మండలాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు బస్టాండ్ ముంగటనే మంత్రి జూపల్లి కృష్ణారావు వెళ్లేవారు, వారికి కనబడి లేదా బస్టాండ్ స్థితుల వ్యవస్థలో ఉన్నది అని ఆలోచన రాలేదా అని మాట్లాడారు. ఆర్టీసీ బస్టాండ్ గురించి మేఘరాజు దీక్ష చేసిన తర్వాతనే అధికారులకు ప్రభుత్వానికి గుర్తు వచ్చినదా అని అధికార పార్టీ పైన మాట్లాడారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఐదు సంవత్సరాలు పదవి కాలంలో ఉండి పెంట్లవెల్లి బస్టాండ్ ముంగట ఆయన వెళ్లారు. అప్పుడు ఆయనకు కనబడలేదా బస్టాండు స్థితుల వ్యవస్థలో ఉన్నది అని ఆలోచన రాలేదా. బస్టాండును అభివృద్ధి చేయాలని యాదికి లేకపోయినది. ఇప్పుడు భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు ఆర్టీసీ బస్టాండ్ పైన మాట్లాడుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు గత ఐదు సంవత్సరాలలో గుర్తుకు రాణి బస్టాండు ఒక ట్రిప్పు మరో కొట్టి జెసిబి తో చిన్న గుంతలను సదరం చేశామని గొప్పగా మాట్లాడారు బాగున్నది. కానీ నేను బస్టాండ్ ఆవరణలో టెంటు వేసుకొని దీక్షలలో కూర్చున్నప్పుడు ఆ పార్టీ కొంతమంది నాయకులు మద్దతు తెలపకపోవడం నాకు బాధాకర మైన విషయం. మండల ప్రజలతో కలిసి దీక్ష ఇంకా పెద్ద ఎత్తున చేసి ఉండింటే స్పందన వేరే ఉండేదని మాట్లాడాలి. పెంట్లవెల్లి బస్టాండ్ విషయం పైన జరుగుతున్న తతంగం మొత్తం పెంట్లవెల్లి గ్రామ ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ఏది ఏమైనా పెంట్లవెల్లి ఆర్టీసీ బస్టాండ్ ను వెలుగులోకి తీసుకురావడమే నా లక్ష్యం అని మాట్లాడారు, నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ బస్టాండుకు నిధులు మంజూరు. 1.50 లక్షలు,(ఒక కోటి 50 లక్షలు) మంజూరు కావడం. పనులకు ఆర్టీసీ ఇంజనీర్ అధికారులు ఎస్టిమేషన్లను కొలతలు బస్టాండ్ లో మొదలుపెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులలో పనులు, బస్టాండ్ ఆవరణలో సిసి రోడ్లు. మహిళలకు. పురుషులకు ప్రత్యేక మరుగుదొడ్లు మూత్రశాల గదులు. బస్టాండ్ ఆవరణలో నూతనంగా బోరు వేయించి వాటర్ ట్యాంక్ తో నీటి వసతులు ప్రజలకు అందుబాటులో ఉంటాయని వివరించిన ఆర్టీసీ అధికారులు బస్టాండు ఆవరణ లోపల ఐమాక్స్ లైట్లు ఇంకా ఇతర పనులకు ఎస్టిమేషన్లను ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధికారులు ఆర్టీసీ డి ఈ ఎన్. ప్రసాద్. ఏ సంపత్ కుమార్. ఎస్టిమేషన్. కొలతలు. తీసుకుంటున్నారు. అనంతరం అధికార పార్టీ నాయకులు మరియు ప్రతిపక్ష పార్టీ నాయకులు ఒకరికి ఒకరు పెంట్లవెల్లి బస్టాండ్ ను వెలుగులోకి మేము తెచ్చాము అని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పడం. కాదు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం వచ్చాకే తెచ్చామని అని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పుకోవడం. వాళ్లు మాట్లాడే మాటలు విచిత్రంగా ఉన్నది అని మూలే మేఘరాజు మాట్లాడారు. వాస్తవానికి పెంట్లవెల్లి బస్టాండ్ అభివృద్ధి గురించి ఎన్ని ప్రయత్నాలు చేసినారు పెంట్లవెల్లి సమాజము చూస్తూనే ఉన్నది.

# ఏసీబీకి చిక్కిన విద్యుత్ శాఖ లైన్ మెన్ దేవేందర్



**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 14ప్రజా జ్యోతి** విద్యుత్ శాఖ లైన్ మేన్ ఏసీబీకి చిక్కిన ఘటన వంగూరు మండల పరిధిలోని మాచివోని పల్లి గ్రామ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం మాచివోని పల్లి గ్రామంలో ఓ రైతు తన పొలంలో ట్రాన్స్ ఫార్మార్ ఏర్పాటు చేసేందుకు దరఖాస్తు చేసుకోగా ట్రాన్స్ ఫార్మర్మర్ మంజూరయ్యింది. ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుకు లైన్ మెన్ దేవేందర్ 20వేలు లంచం డిమాండ్ చేశాడు. దీంతో రూ. 20వేలు ఇవ్వలేనని రైతు చెప్పడంతో 15 వేలైనా ఇవ్వాలని లైన్ మేన్ డిమాండ్ చేయడంతో రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా మంగళవారం మహబూబ్ నగర్ అవినీతి నిరోధక శాక డీఎస్పీ బాలకృష్ణ సారధ్యంలో సిబ్బంది పతకం ప్రకారం లైన్ మేన్ డబ్బులు తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు దేవేందర్ ను అదుపులోకి తీసుకున్నారు. రైతు ఫిర్యాదు మేరకు లైన్ మేన్ పై కేసు నమోదు చేశామని, బుధవారం కోర్టులో ప్రవేశపెట్టనున్నట్టు డీఎస్పీ బాలకృష్ణ తెలిపారు.

## ఆర్డీఎస్ నీటి కొరకు జిల్లా కలెక్టర్ ని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 14:** అలంపూర్ నియోజకవర్గంలోఉన్నటువంటి ఆర్డీఎస్ రైతులకు రబి పంటకు నీళ్లు వస్తాయా లేదా ని ఆందోళన పరిస్థితులలో ఉన్నారు రైతులు గద్వాల జిల్లా కలెక్టరేట్ లో మంగళవారం జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ ని అలంపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కలిసి వినతి అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ..ఆర్డీఎస్ ద్వారా రైతులకు రబీ పంట కు నీళ్లు వస్తాయా లేదా అనే అపోహలో రైతులు ఉన్నారు కాబట్టి మీరే రైతులకు అవగాహన కల్పించి రైతులు నష్టపోకుండా ఏ ఏ పంటలు వేసుకోవాలి ఎంతవరకు నీళ్లు వదులుతామని దానిపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 10,000 రూపాయలు ఆర్థిక సాయం



**కల్వకుర్తి, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలోని ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 10000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేతుల మీదిగా ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ అందించారు. గానుగమర్ల తండ గ్రామపంచాయతీ కి చెందిన నేనవత్ సోమ్లా హార్ట్ ఎటాక్ తో ఈరోజు ఉదయం ఎనిమిది గంటలకు మరణించారు. వారి పార్థవ దేహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. సోమ్లా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనో ధైర్యాన్ని ఇచ్చారు. అనంతరం వారికి ట్రస్టు ద్వారా 5000/- వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా నిన్న సాయంత్రం కడ్తాల్ గ్రామానికి చెందిన జల్కం శేఖర్ యాక్సిడెంట్లో మరణించారు. వారి కుటుంబానికి పరామర్శించి ట్రస్టు ద్వారా 5000/- రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ముదివెన్ గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కాశీనాథ్ రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి వారి కుటుంబానికి పరామర్శించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు లక్ష్మీ నరసింహారెడ్డి హరిచంద్ నాయక్ డైరెక్టర్ జోగు వీరయ్య సేవ్య నాయక్ వెంకటయ్య నాయకులు శ్రీను నాయక్ పొట్టి శీను వినోద్ గోపాల్ హెచ్ఆర్ మహేష్ శంకరయ్య సక్రు సిహెచ్ మహేష్ శ్రీకాంత్ చందర్ శంకర్ నాయక్ వెంకటేష్ ముత్యాలు బిక్షపతి సురేష్ రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలి

**మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మా సత్యం**

**నీ లాక పూటకో పార్టీ మారే వ్యక్తిని కాదు, ప్రజా సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చా**

**మాజీ మున్సిపల్ చైర్మన్ రాచోటి శ్రీశైలం**

**భూకబ్జాకు పాల్పడినట్లు రుజువు చేస్తే ఏ ప్రమాణానికైన సిద్ధం...**

**కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ షాహేద్...**

**రాజకీయాలకు అతీతంగా కల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తాం...**



**కల్వకుర్తి, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ నాయకులు అసత్య ఆరోపణలు మానుకోవాలని కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్లు రాచోటి శ్రీశైలం ,ఎడ్మ సత్యం హితవు పలికారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని వైఆర్ఆర్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ చైర్మన్లు రాచోటి శ్రీశైలం,ఎడ్మ సత్యం మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం కల్వకుర్తి పట్టణానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచులు నిర్వహించిన విలేకరుల సమావేశంలో మునిసిపాలిటీ చైర్మన్లు అవినీతికి పాల్పడ్డారని మాట్లాడడం అర్థరహితం ఉంది అని అన్నారు. మేము మున్సిపల్ చైర్మన్ గా వ్యవహరించిన 10 సంవత్సరాల కాలంలో ఆక్రమణకు గురైనఉన్నప్పుడు మా హయాంలో జరిగిన ఆక్రమణ గురైన మున్సిపాలిటీ కి చెందిన స్థలాలను వెనికి తేవడానికి మేము సిద్ధంగా ఉన్నాం మీరు పది సంవత్సరాలు సర్పంచులుగా వ్యవహరించిన సమయంలో ఆక్రమణ గురైన జిపి ప్లాట్లను వెనక్కి తేవడానికి సిద్ధమేనా అని సవాలు విశారు. కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు తమ హయాంలో జరిగిన అవినీతిని దాచిపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి గత రెండు రోజుల క్రితం విలేకరుల సమావేశం నిర్వహించి నిరాధారణ ఆరోపణలు చేయడం సమంజసం కాదని హెచ్చరించారు.మాజీ సర్పంచులు పత్రిక సమావేశంలో సినిమా మాదిరిగా ఇది ట్రైలరే మాత్రమే సినిమా ముందుంది అనడం కాదు మీరు తీసిన సినిమా ట్రైలర్ కే పరిమితమైందని ఎద్దేవా చేశారు. నీ లాగా పూటకొ పార్టీ వచ్చాము. రాజకీయాలకతీతంగా కల్వకుర్తి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేయడానికి తాము సహకరిస్తామని తెలిపారు. కల్వకుర్తి మున్సిపాలిటీకి చెందిన ఖాళీ స్థలాలు అన్యక్రాంతం కాకుండా కాపాడడానికి మీతో కలిసి పోరాటం చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. భూకబ్జాకు పాల్పడినట్లు రుజువు చేస్తే ఏ ప్రమాణానికైన సిద్ధం...కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ షాహేద్... కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 57/ 2 మున్సిపాలిటీకి చెందిన ప్లాట్లు తాను కబ్జా చేసినట్లు కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్లు బృంగి ఆనంద్ కుమార్,సుదర్శన్ రెడ్డి,లు ఆరోపించడం సరైంది కాదని ఏ ప్రమాణానికైన సిద్ధం అన్నారు. సర్వేనెంబర్ 57/2 లో తనకు సంబంధించిన మూడు ఎకరాల ఖాళీ స్థలాన్ని 2009 సంవత్సరంలో చీల రాములు సయ్యద్ సుజాథ్ అలీ లకు విక్రయించడం జరిగిందని పేర్కొన్నారు.చీల రాములు సయ్యద్ సుజాథ్ అలీ లు సర్వే నెంబర్ 57/ /2 మూడు ఎకరాల ఖాళీ స్థలానికి 2010 సంవత్సరంలో లేఅవుట్ చేసి ప్లాట్లుగా విక్రయించారని తెలిపారు.సర్వే నం 57/ /2 లేఅవుట్ యజమానులు గతంలో గ్రామపంచాయతీకి కేటాయించిన ఖాళీ ప్లాట్ లు ఆక్రమణకు గురవుతున్నాయని తెలుసుకొని అన్యక్రాంతం కాకుండా నెల రోజుల క్రితం తానే మున్సిపల్ కమీషనర్ కు వినతిపత్రం అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. కల్వకుర్తి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా తాను పని చేసిన పది ఏండ్ల కాలంలో అవినీతికి పాల్పడినట్లు రుజువు చేస్తే దేనికైనా సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు.గతంలో కల్వకుర్తి సర్పంచ్ గా మీరు అవినీతి చేయలేదని గుడి లేదా మసీదులో ప్రమాణం చేయడానికి మీరు సిద్ధంగా ఉన్నావారా మీరే చెప్పండి ఏరోజు రావాలనో ఆరోజు ఎక్కడికైన రావడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఈ సందర్భంగా ఆయన సవాల్ విసిరారు.ఈ సమావేశంలో మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు సూర్యప్రకాశ్ రావు, సైదులు గౌడ్,బోజిరెడ్డి,మాజీ కోఆప్షన్ సభ్యుడు మనోహర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యకుడు ఖాదర్, నాయకులు సాధిక్, నూనె శ్రీనివాసులు, తాహేర్అలీ, శ్రీనివాసులు, పప్పు, ఖాదర్, ముక్రంఖాన్, చిన్న, కిషోర్, రామకృష్ణ, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ పర్యటనకు తగిన ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి**



**మహబూబ్ నగర్ అక్టోబర్ 14 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ఈనెల 16న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రానున్న నేపథ్యంలో తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పాలమూరు విశ్వవిద్యాలయ నాల్గవ స్నాతకోత్సవానికి, జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగే జిల్లా అధికారుల సమావేశం, వివిధ రంగాల ప్రముఖులతో సమావేశం కార్యక్రమానికి హాజరుకానున్న దృష్ట్యా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ రాక సందర్భంగా ఆయా శాఖల అధికారులు వారి బాధ్యతలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధులు నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర గవర్నర్ ఈ నెల 16 న ఉదయం 11 గంటలకు మధ్యాహ్నం 12.30 గంటల వరకు మహబూబ్ నగర్ పాలమూరు యూనివర్సిటీ చాన్సలర్ గా స్నాతకోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 2.10 గంటల నుండి 2.45 గంటల వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్, టి.బి.అధికారులతో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులతో సమావేశం నిర్వహించనున్నారు. తర్వాత 2.45 గంటలకు రచయితలు, కళాకారులు, ప్రముఖులతో ముఖా ముఖి లో పాల్గొంటారని తెలిపారు. గవర్నర్ పర్యటనకు అధికారుల పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.దకలెక్టర్ కార్యాలయం లో ప్రోటోకాల్ ఏర్పాట్లు ఆర్.డి.ఓ, తహశీల్దార్, బందోబస్తు ఏర్పాట్లు పోలీస్ అదనపు ఎస్.పి., స్టాల్ ల ఏర్పాట్లు డి.ఆర్.డి ఓ., మెప్మా పి.డి, డయాస్, సౌండ్ సిస్టం ఏర్పాట్లు మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మెడికల్ శాఖ 108, మెడికల్ టీమ్ అంబులెన్స్, విద్యుత్ శాఖ నిరంతర విద్యుత్ సరఫరా, సాంస్కృతిక కార్యక్రమాలు జిల్లా విద్యా శాఖాధికారి, అగ్నిమాపక వాహనం అగ్నిమాపక శాఖ అధికారి పక్కా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అదనపు ఎస్.పి. ఎన్.బి.రత్నం తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారి పి. ఇమ్మానుయేలు తాండ గ్రామాల పాఠశాలలను ఆకస్మికంగా విజిట్.



**కొల్లాపూర్ అక్టోబర్ 14 ప్రజా జ్యోతి.** పెంట్లవెల్లి మండలం జాలువారి తండా తడికల వారి తండా గ్రామాలలో ఉన్న పాఠశాలలను ఆకస్మికంగా విజిట్ చేసిన మండల విద్యాధికారి ఎంఈఓ. విద్యార్థుల, ఉపాధ్యాయుల అటెండెన్స్, రికార్డులు. చూడనైనది.అక్కడి విద్యార్థులు తక్కువగా ఉండడంచుసి ఉపాధ్యాయులు ఒక గంట ముందువచ్చి, విద్యార్థుల వారి ఇండ్లదెగ్గరకు వెల్లి విద్యార్థులు రెగ్యులర్ గా పాఠశాలకు వస్తున్నారా లేదా అనే విషయాన్ని తల్లిదండ్రులకు తెలియపరచాలి. అదేవిధంగా వచ్చిన విద్యార్థుల పార్ఫామేన్స్ చాల పూరుగా ఉండడాని చూసి కోపగించుకోవడం జరిగింది. నేను మరియొక సారి వచ్చేటప్పటికి చదవడం, రాయడం చెప్పడం వచ్చివుండాలని లేనిచో మీమీద చర్యలు తీసుకుంటాను అని ఉపాధ్యాయులను హెచ్చరించారు. మిడ్డే మిల్ నాణ్యమైనదిగ వుండాలని ఉపాధ్యాయులకు చూచించారు. వంటవరు విద్యార్థుల పట్ల పరిశుభ్రత పాటించాలని వంటవారికి సూచనలు ఇచ్చారు. విద్యార్థుల పట్ల వంట వారి పట్ల జాగ్రత్తలు కూడా తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు ఎంఈఓ. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ





**నాగర్ కర్నూల్ (టౌన్) : అక్టోబర్ 14ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు గురించి శ్రీపురం చౌరస్తా మరియు బస్టాండ్ ప్రాంతాలను జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు,ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటుచేసే టీం సభ్యులతో కలిసి జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మంగళవారం పరిశీలించి,ప్రజలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ లో పురోగతి సాధించడానికి ట్రాఫిక్ సిగ్నల్స్ హైదరాబాద్ తరహాలో ఏర్పాటు చేపిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.ఎస్పీ వెంట ట్రాఫిక్ ఎస్ఐ కళ్యాణ్, ఎస్సై గోవర్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

# బెస్ట్ అవలేబుల్ పాఠశాలల విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక -**
**ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క**



**మహబూబ్ నగర్ అక్టోబర్ 14 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** బెస్ట్ అవలేబుల్ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమ శాఖల అధికారులతో బెస్ట్ అవలేబుల్ పాఠశాలలలో చదివే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల విద్యార్థుల సంక్షేమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో బెస్ట్ అవలేబుల్ పాఠశాలల పథకం కింద ఎంపిక చేసిన పాఠశాలలో చదివే షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్ తెగలకు చెందిన విద్యార్థుల సంక్షేమంపై ఆయా జిల్లాల కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందిస్తున్న బోధన, ఆరోగ్యం, మెనూ ప్రకారం భోజనం, ఇతర మౌలిక వసతుల అమలు తీరును పాఠశాలలను సందర్శించి పరిశీలించాలని తెలిపారు. ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండాలని, సమస్యల పరిష్కారంపై ఆయా పాఠశాలల యాజమాన్యాలతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఎలాంటి ఆటంకం లేకుండా విద్యాబోధన కొనసాగించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని బెస్ట్ అవలేబుల్ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమంపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యా బోధన, విద్యార్థుల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షించాలని, ఆయా పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్ధన్,జిల్లా షెడ్యూల్డ్ కులాల సునీత,డి.ఈ.ఓ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కళా బృందం ద్వారా సామజిక అంశాలపై అవగాహన కార్యక్రమం

**-సైబర్ నేరాగాలు బ్యాంకు,విద్యుత్ శాఖల నుండి ఫోన్ చేస్తున్నాము అని అంటారు**
**-ఓటీపీ చెప్పండి అంటారు అలాంటి వాటికి ఎవరు మోసపోకండి**



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 14:** గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఇటిక్యాల ఎస్సై రవి ఆధ్వర్యంలో మంగళవారం రోజు సాయంత్రం ఇటిక్యాల మండలం ఉందండాపురం గ్రామ ప్రజలకు ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని పోలీస్ కళాబృందం వారు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా, పోలీస్ కళాబృందం సభ్యులు ప్రజలకు డయల్ -100, రోడ్డు భద్రత,సైబర్ నేరాలు, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాలు,పోక్సో చట్టం మరియు సీసీ కెమెరాల ఉపయోగాలు వంటి అంశాల పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, ప్రజలకు ఏ ఆపద వచ్చినా తక్షణమే డయల్ -100 కు కాల్ చేయాలని కాల్ చేసిన వెంటనే సమీపంలో ఉన్న బ్లూ కోల్ట్స్ సిబ్బంది కొద్ది నిమిషాల్లోనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయం అందిస్తారని తెలిపారు.ఇప్పటివరకు డయల్ -100 కు వచ్చిన కాల్స్,వాటి ద్వారా ప్రజలు పొందిన సహాయాన్ని గురించి వివరించారు.అలాగే రోడ్డు భద్రత గురించి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని, హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేయవద్దని, లైసెన్స్, రిజిస్ట్రేషన్ లేని వాహనాలను నడపవద్దని చెప్పారు. ముఖ్యంగా మైనర్లు వాహనాలను నడపకూడదని హెచ్చరించారు. ప్రమాదం జరిగినప్పుడు బాధితులకు ప్రథమ చికిత్స అందించడం గురించి, అలాగే గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకత గురించి వివరించారు. సైబర్ నేరాల గురించి ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎవరైనా మోసాలకు గురైనప్పుడు వెంటనే 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.తక్కువ ధరలకు వస్తువులు వస్తాయని నమ్మి మోసపోవద్దని అలాగే బ్యాంకులు విద్యుత్ శాఖల నుండి కాల్స్ వస్తున్నాయని చెప్పి ఓటీపీ అడిగితే చెప్పవద్దని స్పష్టం చేశారు.బ్యాంక్ సిబ్బంది ఎప్పుడూ ఓటీపీ వివరాలు అడగరని గుర్తు చేశారు.పోక్సో కేసుల గురించి వివరిస్తూ, మైనర్ బాలికలను వేధిస్తే కఠినమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు.అటువంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.చివరగా,సీసీ కెమెరాల ఆవశ్యకతను గుర్తు చేస్తూ నేరాల నియంత్రణకు అవి ఎంతగానోఉపయోగపడతాయని,ప్రజలు తమ కాలనీలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.అలాగే యువత డ్రగ్స్ బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకోకూడదని సూచించారు.ఎక్కడైనా డ్రగ్స్ సరఫరా జరుగుతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇటిక్యాల ఎస్సై రవి కళాబృందం సభ్యులు ఎస్ఐ కేశవరావు, రాధమ్మ, రామాంజనేయులు, గ్రామప్రజలు, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఐసీసీ అబ్జర్వర్ ల నిర్ణయానికే కట్టుబడి ఉంటాం..

**డిసిసి అధ్యక్షుడు ఎవరైనా అందరం కలిసి పనిచేస్తాం..!**

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుని ఎంపికలో వనపర్తి జిల్లాకు అబ్జర్వర్లు నియమింపబడ్డ వ్యక్తుల నిర్ణయానికి కట్టుబడి అధ్యక్షుడు ఎవరిని ఎన్నుకున్న తాము కలిసికట్టుగా పని చేయనున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సంఘతాన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి ఏఐసీసీ అబ్జర్వర్ నారాయణస్వామి, మాజీ ఎమ్మెల్సీ అలీ ఖాన్, బొజ్జ సంధ్యారెడ్డి, కోటేశ్వరరావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలో ఎంతో చక్కటి పరిపాలన చేస్తుందని పేర్కొన్నారు. భారత్ జూడో యాత్రలో రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్ర ఫలితంగానే మేమెంత మాకెంత అనే నినాదంతో బిసి, ఎస్సి రిజర్వేషన్లను కాంగ్రెస్ పార్టీ సమర్థవంతంగా అమలుపరచుతుందని ఎమ్మెల్యే తెలిపారు. డిసిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడి ఎన్నిక ప్రజాస్వామ్యంగా ఉండాలని ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను పరిగణంలోకి తీసుకొని పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణస్వామిని కాంగ్రెస్ పార్టీ నియమించడం గర్వించదగ్గ విషయమని ఎమ్మెల్యే తెలిపారు. సముద్రం లాంటి కాంగ్రెస్ పార్టీలో చిన్న చిన్న తగాదాలు ఉండడం సహజమేనని మనందరం వీటిని పరిగణలోకి తీసుకోకుండా రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వడమే విజన్ గా ముందుకెళ్లాలని అందుకోసం అందరం కలిసికట్టుగా పని చేయాల్సి వస్తుందని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. వనపర్తి నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో నవంబర్ 30 కంటే ముందు కాంగ్రెస్ పార్టీలో ఉన్న కాంగ్రెస్ వాదులకు మాత్రమే బీఫాంలో లభిస్తాయని అందుకు స్థానిక ఎమ్మెల్యేగా తాను రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి కలిసికట్టుగా పనిచేసే ప్రతి ఒక్కరికి బీఫాంలో అందించి గెలిపించుకుంటామని ఆయన అన్నారు. అక్షింతల పార్టీ అయిన బిజెపి ప్రజలను మోసం చేస్తుందని జీఎస్టీని తగ్గించామని చెప్పేవాళ్ళు గత ఎనిమిది సంవత్సరాలుగా దోచుకున్న డబ్బును ప్రజలందకు పెంచాలని ఆయన అన్నారు. కొందరు వ్యక్తులు వనపర్తి నియోజకవర్గంలో బాకీ కార్డులు పట్టుకుని తిరుగుతున్నారని వనపర్తి నియోజకవర్గ ప్రజలకు 450 కోట్ల రూపాయలు బాకీ పడ్డ నాయకులు నేడు బాకీ కార్డులు పట్టుకొని తిరగడం సిగ్గుచేటునే ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీలో ఘన విజయం సాధించేలాగా అందరం కలిసికట్టుగా పని చేయాలని ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ వనపర్తి వ్యవసాయ మార్కెట్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, డిసిసిబి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, గ్రంథాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, పీసీసీ సభ్యులు తైలం శంకర్ ప్రసాద్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, మహిళా అధ్యక్షురాలు శైలతా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు మాజీ జెడ్పిటిసిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.